

1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

8 పేజీలు | గురువారం | నవంబర్ 16,2023 | www.navatelangana.com

పల్లెల వైపు నాయకుల పరుగులు

- ప్రచారంలో వంశీ చంద్‌రెడ్డి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, కాశిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీసింగ్ రాకూర్‌లు
- కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ ,వెల్దండ, మాడ్గుల, ఆమన్‌గల్ కడ్తల్ పై పట్టు



కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ,ఎఐసిసి ప్రధాన కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి, రాష్ట నాయకులు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి, బాలాజీ సింగర్ ఠాగూర్‌లు ఈ నలుగురు కల్వకుర్తి చరిత్రను తిరగరాయనున్నారు.బీఆర్ఎస్‌లో ఉంటూ టికెట్ ఆశించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి కి అదిష్టానం అవకాశం ఇవ్వలేదు. దీంతో మనస్థాపానికి గురైన ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వంశీచంద్ రెడ్డి చొరవతో కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మరో నాయకుడు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన జెడ్పి వైస్ చైర్ పర్సన్ బాలాజీ సింగ్ ఠాకూర్ వారికి తోడయ్యారు. ఇతను మొదట బీఆర్ఎస్ నుంచి టికెట్ ఆశించాలి.అయితే అదిష్టానం టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన తిరుగుబాటు బావుటా ఎగురవేశాడు.సిట్టింగ్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌కు ఇవ్వడంతో బాలాజీసింగ్, కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి కార్యాచరణ మొదలుపెట్టారు. ఈ ముగ్గురికి తోడుగా మరో నాయకుడు ప్రముఖ ఎన్నారై ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి తోడయ్యారు.ఈ నలుగురి ఆలోచన మేరకే కసిరెడ్డి నారాయణరెడ్డికి కాంగ్రెస్ నుండి టికెట్ వచ్చింది. కసిరెడ్డి నారాయణరెడ్డి నీ ఎలాగైనా గెలిపించాలనే బాధ్యతను ఆ ముగ్గురు తమ బుజ స్కందాలపై వేసుకున్నారు.

నవ తెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వార్తలు లోపలి పేజీల్లో...

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు..

- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అంది వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శ్రీమతి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. కడ్తాల్ మండలంలోని కర్కల్ పహాడ్, మాడుగుల మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో స్థానిక ప్రజలు కసిరెడ్డి నారాయణరెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అధికార పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసం గించారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలో తొక్కారని మండి పడ్డారు. కల్వకుర్తి నియోజకవర్గం పై సీఎం కేసీఆర్ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని ఆయన మండిపడ్డారు. నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడి పోవడానికి ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ప్రధాన కారణమని



అన్నారు. ఎమ్మెల్యేగా గెలు పొంది పైరవీలు తప్ప ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయించడమే కాకుండా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేయించి నియోజకవర్గం లో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ ఆయా గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల బరిలో 121 అభ్యర్థులు

- శాసనసభ ఎన్నికల పోటీలో 121 అభ్యర్థులు
- కొంతమంది అభ్యర్థులు నామినేషన్ ఉపసంహారణ
- జిల్లా ఎన్నికల అధికారులు

మహబూబ్ నగర్ : నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మహబూబ్ నగర్ జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గాలలో మొత్తం 42 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్ తెలిపారు. బుధవారం అయిన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లా డుతూ మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజ కవర్గ పరిధిలో మొత్తం 19 నామినేషన్లు చెల్లుబాటులో ఉండగా, మంగళ, బుధవారాలలో నలుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహ రించుకున్నారు. దీనితో 15 మంది మహబూబ్ నగర్ అసెంబ్లీ నియో జక వర్గం నుంచి బరిలో ఉన్నట్లు తెలి పారు.జడ్చర్ల అసెంబ్లీ నియోజ కవర్గం నుండి 15 మంది, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం నుండి 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఆయన వెల్లడించారు. సమా చార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ జె.ఇస్రా తదితరులు హాజరయ్యారు

అలంపూర్ : అలంపూర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో బుధవారం 5 మంది అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు, 13 మంది అభ్యర్థులు శాసనసభ ఎన్నికల పోటీలో ఉన్నారని రిటర్నింగ్ అధికారి చంద్రకళ తెలిపారు. ఉపసంహరించుకున్న అభ్యర్థుల్లో నవ తులసీ పార్టీకి చెందిన రాజా రమేష్, స్వతంత్ర అభ్యర్థి మేరమ్మ, విజయ్ కుమార్, బీజేపీ నుంచి బంగి లక్ష్మణ్, తెలంగాణ రాజ్య సమితి నుంచి బరిలో నిలిచిన ప్రేమలత కురువ పల్లయ్య తమ నామినేషన్ ను విత్ డ్రా చేసుకున్నారని తెలిపారు. అలంపూర్ నియోజకవర్గ శాసన సభ ఎన్నికల బరిలో డా.ప్రసన్న కుమార్ బీఎస్పీ(ఏనుగు) గుర్తు, రాజగోపాల్ పెరుమాళ్ల బీజేపీ(కమలం)గుర్తు, విజయుడు బీఆర్ఎస్ (కారు) గుర్తు, డా.ఎస్ఏ సంపత్ కుమార్ కాంగ్రెస్ (హస్తం) గుర్తు, అయ్యప్పగారి సునీల్ బీసీవై (చెరుకు రైతు)గుర్తు, హెచ్.మద్దిలేటి,ఆల్ ఇండియా సమతా పార్టీ(పలక) గుర్తు, లక్ష్మన్న డీఎస్పీ(బ్యాటరీ టార్చ్) గుర్తు, లింగన్న ఏఐఎఫ్ బీ(సింహం) గుర్తు, కే గోపాల్ స్వతంత్ర అభ్యర్థి(గ్యాస్ సిలిండర్) గుర్తు, పేరపోగు ప్రసంగి పిపిఐ(టీవీ)గుర్తు, బీసన్న స్వతంత్ర అభ్యర్థి (హార్మోనియం) గుర్తు, పీ.రాజు స్వతంత్ర అభ్యర్థి(బ్రష్) గుర్తు, విజయ్ బాబు స్వతంత్ర అభ్యర్థి(రోడ్ రోలర్) గుర్తు పోటీలో ఉన్నారని ఆర్ఓ. చంద్రకళ తెలిపారు.



అచ్చంపేటలో..

అచ్చంపేట: ఎస్సీ నియోజకవర్గ అచ్చంపేట శాసనసభ ఎన్నికల బరిలో 14 మంది అభ్యర్థులు ఉన్నారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ చివరిరోజు ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని రిటర్నింగ్ అధికారి గోపి రామ్ తెలిపారు. మొత్తం 14 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నోటతో కలిపి మొత్తం 15 మంది అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉండనున్నట్లు తెలిపారు.

వనపర్తి : ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 15న నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవలసి ఉండగా వి.రామకృష్ణ తండ్రి వి. బాలస్వామి స్వతంత్ర అభ్యర్థి బుధవారం నామినేషన్ ను ఉపసంహరించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి ఎస్ తిరుపతిరావు తెలిపారు. ఎన్నికల బరిలో 13 మంది అభ్యర్థులు నిలిచినట్లు సూచించారు. వనపర్తి ఐడిఓసిలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల బరిలో ఉన్న 13 మంది అభ్యర్థులతో రిటర్నింగ్ అధికారి ఎస్ తిరుపతి రావు సమావేశమై అభ్యర్థుల ముందు గుర్తింపు పొందని రాజకీయ పార్టీల అభ్యర్థులకు, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను వారు ఖరారు చేశారు.

కల్వకుర్తి : కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బుధవారం ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను ఉపసంహ రించు కున్నారు. మొత్తం 27 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారిలో స్వతంత్ర అభ్యర్థులు కానుగుల జంగయ్య, ఆంజనేయులు, ప్రజాశాంతి పార్టీ అభ్యర్థి జంగయ్య తమ నామినేషన్ పత్రాలను ఉపసం హరించు కోగా ప్రస్తుతం ఎన్నికల భరిలో 24 మంది అభ్యర్థులు ఉన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, బీఎస్పీ, స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల బరువు నిలిచారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు

-భూగర్భ గనుల శాఖామంత్రి పట్నం మహేందర్ రెడ్డి.

కోస్గి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓడిపోతాం అని తెలిసే కాంగ్రెస్ నాయకులు గొడవలు సృష్టిస్తున్నారని భూగర్భ గనుల శాఖామంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సౌమ్యుడు, ప్రజా శ్రేయస్సు కోరే మనిషి ఎమ్మెల్యేనని గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి ఏదో రూపంలో ప్రభుత్వం ద్వారా సహాయం అందించిన వ్యక్తి అని అన్నారు. 900 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి చేపట్టారని అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని సజ్జకంపేట గ్రామంలో ప్రచారం కోసం వెళ్లిన మా కార్యకర్తలపై దాడి చేయడం, శివాజీ చౌరస్తాలో ఎమ్మెల్యే నిరసన తెలుపుతుంటే రాళ్లతో దాడి చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జీలు మాజీ డిప్యూటీ మేయర్ పసియోద్దీన్ బాబా, కిషన్ రావు, ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, కౌన్సిలర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
మహబూబ్‌నగర్
గురువారం | నవంబర్ 16,2023 | www.navatelangana.com

సొంతగూటికి చేరిన యువకులు

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని గుండాల కృష్ణంపల్లి గేట్ తాండ కు సంబంధించిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తల ను ప్రలోభ పెట్టి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధిని చూసి తిరిగి రెండు రోజుల వ్యవధి లోనే మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీల మోసాలలో పడి కార్యకర్తలు ఇతర పార్టీలకు వెళ్ళ రాదని అన్నారు కార్యకర్తలకు అండగా ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రవి రాములు పలువురు పాల్గొన్నారు



కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని బల్సూర్ గొండ,బల్సూర్ గొండ తండాలలో బుధవారం పరిగి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ. రామ్మోహన్ రెడ్డి గెలిపే లక్ష్యంగా ఆయన కుమార్తె మేఘనరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వివరించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.రామ్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, కాంగ్రెస్ ను గెలిపించాలని ప్రజలను మేఘనా రెడ్డి కోరారు.కార్యక్రమంలో వెన్న చేడ్ సర్పంచ్ పుల్లారెడ్డి,ఎంపీటీసీ బాలయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీత,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న,గుండాల చెన్నయ్య, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్యానాయక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు కొట్యా నాయక్, ఉప సర్పంచ్ కృష్ణయ్య, సాయిలు,శ్రీశైలం,బసిరెడ్డి, రవీందర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి, చెన్నారెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

నేడు చిత్తనూరుకు శాస్త్రవేత్తలు మేధావులు రాక

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

చిత్తనూర్ ఇథనాలు కంపెనీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలను పోలీసుల అణచివేతను గ్రామాల్లో ఉన్న పరిస్థితిని తెలుసుకునేందుకు శాస్త్రవేత్తలు మేధావులు విద్యార్థులు వస్తున్నట్లు పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి ఒక ప్రకటనలో తెలిపారు.గత రెండు సంవత్సరాలుగా చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేకంగా శాంతియుతంగా ఆందోళన లు జరుగుతున్న విషయం ఆయన తెలిపారు..గత నెల 22 న పోలీసులు ఆ ఉద్యమం పై రైతాంగం పై తీవ్ర మైన దాడికి, హింసకు పాల్పడ్డారని తెలిపారు.అనేక మంది పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని,.కొందరు బెయిల్ పై వచ్చిన. ఇంకా కొందరికి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అసలు ఆ గ్రామాల లో పరిస్థితి ఎలా ఉందో చూడడానికి హైదరాబాద్ నుండి ప్రొఫెసర్ జి. హరగోపాల్ పలువురు శాస్త్రవేత్తలు, మేధావులు,రచయితలు,ప్రజాస్వామిక వాదులు,విశ్వ విద్యాలయం విద్యార్థులు వస్తున్నట్లు వారు తెలిపారు.

ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా

నవతెలంగాణ-గండీడ్

ఓవర్ స్పీడ్ తోఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి ఆటో బోల్తా పడిన ఘటన బుధవారంమండల పరిధిలోని సాలార్ నగర్ గేటు సమీపంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన కథనం ప్రకారం బస్సు సౌకర్యం లేనందున మండల కేంద్రానికి కళాశాలలకు వెళ్లాలంటే ఆటోలో ప్రయాణం చేయాల్సిందే అని,రోజువారీ గానే గ్రామానికి చెందిన ఆటో ప్రతిరోజు చిన్నవార్వాల్,పెద్దవార్వాల్,సాలార్ నగర్ గ్రామాల నుంచి విద్యార్థులను ఎక్కించుకొని మండల కేంద్రంలోని కళాశాల వద్ద దింపేవాడని, అదే క్రమంలో పెద్దవార్వాల్ నుంచి విద్యార్థులతో బయలుదేరిన ఆటో సాలార్ నగర్ గేటు సమీపంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న విద్యార్థులు నలుగురికి బలమైన గాయాలయ్యాయి.కొంతమంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.తీవ్ర గాయాలైన విద్యార్థులను చికిత్స నిమిత్తం108 లోమహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా బస్సు సౌకర్యం కల్పించలేదని,ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు,తల్లిదండ్రులు వాపోతున్నారు.

'అభివృద్ధి చేసే వారిని ఆశీర్వదించండి '

నవతెలంగాణ- హన్వాడ

అభివృద్ధి చేసే వారిని ఆలోచించి ఓటు వేసి ఆశీర్వదించాలని బి ఆర్ఎస్ అభ్యర్థి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు బుధవారం మండలంలో గుండాల కిష్టం పల్లి కిష్టం పల్లి గేట్ తండా ఎర్ర గట్టు తాండ లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు ప్రజలు బ్రమరథం పట్టారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేసిందో మీకు తెలుసా అని అన్నారు పదేళ్ల పరిపాలించిన తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో సిసి రోడ్లు డ్రైనేజీలుతో పాటు ఆసరా పెన్షన్లు కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ రైతుబంధు రైతు బీమా దళిత బంధు బీసీ బంధు వంటి పథకాలను తీసుకొచ్చి పేదలకు ఆర్థిక ంగా ఎదిగేం దుకు అవకాశం కల్పించిం దని అన్నారు మహిళలు తాగునీరు కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి తాగునీరు తీసుకొచ్చే పరిస్థితి ఉండేదని అన్నారు నేడు



ఇంటి ముందు నల్ల ఇచ్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వం ఉందని అన్నారు శ్రీశైలం నుండి తాగునీరు తీసుకువచ్చి ఇంటి ముందు నల్ల వచ్చే విధంగాఏర్పాటు చేశా మని అన్నారు రైతులకు 24 గంటల కరెంటు తో పాటు పండించిన పంట కు రైతు దగ్గరకి వెళ్లి కొనుగోలు చేసే పరిస్థితి ఉందని అన్నారు రైతుల అకౌంట్లో నేరుగా దళారీల ప్రమే యం లేకుండా డబ్బులు వేస్తున్నామని అన్నారు ఇప్పుడు 3000 పెన్షన్ ని 5 వేల 16 రూపాయలు దశలవారీగా అందించేం దుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రైతు బంధు 16 వేల రూపా యలకు పెంచేందుకు చర్యలు తీసుకుం టున్నామని అన్నారు మహి ళలకు 400 రూపాయలకే సిలిండర్ అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు ఇంత అభివృద్ధి చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వది ంచాలని కోరారు ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నాయకులు వచ్చి ప్రజలకు మభ్యపెడతా రని అన్నారు అలాంటి వారి బారిన పడ కుండా ఆలోచించి కారు గుర్తుకు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు వెంకటయ్య లక్ష్మీ నగేష్ ఎంపిటిసి వడ్ల శేఖర్ ఎంపీపీ బాలరాజ్ జెడ్పిటిసి విజయనిర్మల రమణారెడ్డి టిఆర్ఎస్ నాయకులు సింగిల్విండో చైర్మన్ వెంకటయ్య వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్ కొండ లక్ష్మయ్య కొండ బాలయ్య జంబులయ్య హరిచంద్ర ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని, కల్వరాల , గోవర్ధనగిరి ,సంగి నేనిపల్లి , తూముకుంట పలు గ్రామాలలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలిపించాలని కోరుతూ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో రెండవసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో, తూముకుంట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకటేష్, కల్వరాల గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి సర్దార్, రవీందర్ రెడ్డి , దామోదర్ రెడ్డి, గోవర్ధనగిరి గ్రామ పార్టీ నాయకులు ఎం బిచ్చన్న, శేఖర్, నాగన్న శేఖర్ గౌడ్ ,రాజేందర్ గౌడ్, నారాయణ పాల్గొన్నారు

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో బుధవారం వివిధ వార్డుల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం కొనసాగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ రూపొందించిన మేనిఫెస్టో లోని అంశాలను తెలియపరుస్తూ చిట్టెం రామ్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, ,ఒకటో వార్డు కౌన్సిలర్ చెన్నయ్య ,రెండో వార్డ్ కౌన్సిలర్ విజయభాస్కర్ రెడ్డి, ,ఐదో వార్డ్ కౌన్సిలర్ పోషన్న, పట్టణ అధ్యక్షులు జానకి రాములు, దండు శ్రీనివాసులు, రియాజ్ అలీ ,దండు శ్రీను, సోంబాబు, రఘు, కురుమూర్తి, రమేష్, కొత్త బోయ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

వీపనగండ్ల : మండల పరిధిలోని, కల్వరాల , పుల్గర్ చర్ల, గోవర్ధనగిరి ,సంగి నేనిపల్లి, తూముకుంట పలు గ్రామాలలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని కోరుతూ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని కార్యక్రమాన్ని నిర్వహించారు చెయ్యి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో, మాజీ మండల రైతుబంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి,, మాజీ ఎంపిటిసి పెంటయ్య కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, వెంక రాజయ్య, కల్వరాల నరసింహ, చక్ర వెంకటేష్ అఖిల్, నరసింహ గోవర్ధనగిరి గ్రామ పార్టీ నాయకులు బి ,వెంకట స్వామి, సుధాకర్ రెడ్డి, కుమ్మరి వెంకటస్వామి, చుక్క కరుణాకర్, కమ్మరి స్వామి, గట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు

17న సర్వసభ్య సమావేశం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఈ నెల 17న సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు .కావున ఇట్టి సమావేశానికి అన్ని గ్రామాల సర్పంచులు ,ఎంపిటిసిలు, జడ్పిటిసి, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని ఒక ప్రకటనలు పేర్కొన్నారు.

మంజులకు ఉత్తమ పురస్కార అవార్డు

వీపనగండ్ల : కొల్లాపూర్ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న వీపనగండ్ల గ్రామానికి చెందిన కండక్టర్ వి, మంజుల ఉత్తమ పురస్కార అవార్డు కొల్లా పూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని మంజుల అవార్డు అందు కున్నారు. పలువురు హర్షం వ్యక్తం చేశారు

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ : మండలంలోని చెన్నవెల్లి గ్రామపంచాయతీలో అత్యాల వెంకటమ్మ (53) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపారు. పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి వెంకటమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాములు, ఎంపిటిసి బాల నాగయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు మల్లేష్, శ్రీను, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా రాజాపూర్ మండల్ కన్వీనర్ ఉపాధ్యక్షులు అచ్యుత్ రెడ్డి, కటిక నాగేష్, మాజీ ఎంపిటిసి రాజయ్య,భరత్, పరుశురాం,సురేష్, పెద్ద కురువ దశరథ,జంగయ్య,శంకర్, అత్యాల జంగయ్య, నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మం డలంలోని రంగా రెడ్డిగూడ గ్రామ నికి చెందిన ఇడి గి కౌసల్య (68) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.కౌసల్య అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీను,యాద గిరి,బాలు,పసులాది కుమార్ రెడ్డి,వెంక టేష్,రవి బీఆర్ఎస్ నాయకులు,యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి వెండి ముఖ కవచం బహూకరణ

వనపర్తి : వనపర్తి పట్టణం చిట్యాల రోడ్డులోని చింతల్ హనుమాన్ ఆంజనేయ స్వామికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి వెంకటేష్, తాడిపర్తి కొండూరు శ్రీనివాసులు కలిసి తమ సొంత ఖర్చుతో ఆంజనేయ స్వామికి వెండి ముఖ కవచం చేయించి, దాన్ని ఆంజనేయ ఆలయ పూజారికి అందజేశామని ఎలిశెట్టి వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
గద్వాల, నారాయణపేట
గురువారం | నవంబర్ 16,2023 | www.navatelangana.com

వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి : సిపిఎం



నారాయణపేట: నారాయణపేట జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బలరాం డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బలరాం ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ ఏవో నరసింహారావు కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతు నారాయణపేట జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని గత 20 రోజులుగా పొలాల దగ్గర కల్లాల్లోనే ఉంచారని ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని, ధాన్యాన్ని కంటికి రెప్పలా కాపాడుతు కల్లాల దగ్గరనే రాత్రింబగల్లు కాపాల కాస్తున్నారని తెలిపారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెంటనే స్పందించి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బొమ్మన్నాదు బాల్ రామ్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటప్ప, ఒగ్గు బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి

నవ తెలంగాణ-గట్టు

గట్టు మండల పరిధిలోని ఎల్లందొడ్డి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో గట్టు మండల పరిధిలోని ఎల్లందొడ్డి గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, సంధ్య, బసవరాజ్ గౌడ్, ఆంజనేయులు గౌడు, హనుమంతు గౌడు, ఆంజనేయులు గౌడ్, దస్తేష్, గౌడు, పూజారి చిన్న వెంకటన్న, గౌడు, బంగారు నల్ల ఉసేనప్ప, మేకల చంటి, పాలబిడ్డల ఆంజనేయులు, గొర్ల హనుమంతు, యాపమాన్ నరసింహులు, యాపమాన్ ఆంజనేయులు, ఈడపుల్ల లక్ష్మయ్య, ఎర్రగాళ్ల ఆంజనేయులు, ములింటి నరసింహులు వీరితోపాటు మరో 70 మంది ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో... రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు ఎంపీపీ విజయ్, జెడ్పిటిసి బాసు శ్యామల వైస్ ఎంపీపీ సుమతి, సర్పంచ్ రాధిక గోవిందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సింహం గుర్తుకు ఓటేద్దాం - రంజీతన్న ను గెలిపిద్దాం

- ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గొంగళ్ల రంజిత్ కుమార్
- పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు

నవతెలంగాణ- ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని గుర్రోనిపల్లి, దోర్నాల గ్రామాలలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిఅఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన గొంగళ్ల రంజిత్ కుమార్ కి గ్రామస్తులు పూలవర్షం కురిపించి బ్రహ్మరథం పట్టి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. **ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ...** భారత రాజ్యాంగ నిర్మాత మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన విలువైన ఓటును అమ్ముకో కండి...! మీ అమూల్యమైన ఓటు నిజమైన చిత్తశుద్ధి గల బహుజన నాయకుడికి వేయాలని ఓటు భావితరాల భవిష్యత్ అని గద్వాల అభివృద్ధి కోసం మీ అమూల్యమైన ఓటును నీతి నిజాయితీ నిక్కచ్చితో పోరాడుతున్న నిజ మైన బహుజన నాయకుడికి ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు.ఆత్మగౌరవం, విద్య,వైద్యం



అభివృద్ధి సంక్షేమం కోసం కలిసి కట్టుగా పోరాటం చేద్దామని ఒక్కసారి అవకాశం ఇస్తే గద్వాల కోటపైన బహుజన జండా ఎగురవేసి గద్వాల అభివృద్ధికి బంగారు బాటలు వేసుకుందా మని ఈ సందర్భంగా అయన తెలిపారు.70 సంవత్సరాల నుండి ఒకే కుటుంబానికి అధికారం ఇచ్చినకానీ బంగ్లా పాలకులు ఏమాత్రం కూడా గద్వాల ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి నోచుకోలేదు. కావున వచ్చే ఎన్నికల్లో బంగ్లా కుటుంబాన్ని ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.కావున రాబోయే రోజుల్లో మహనీ యుడు డాక్టర్. బీఆర్. అంబేద్కర్ గారు ఇచ్చిన ఓటుఅనే బలమైన ఆయుధంతో ప్రజలే బంగ్లా పాలకులకు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.నడిగడ్డ మార్పు కోసం నడిగడ్డ ప్రజల ఆకాంక్ష కోసం, విద్య,వైద్యం,అభివృద్ధి, సంక్షేమం కావాలంటే రాజ్యాధికారంతోనే సాధ్యమని కావున ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో బరిలో నిలబడి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగరవేస్తామని ఈ సంద ర్భంగా నడిగడ్డ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి సిం హం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,జిల్లా కార్యదర్శి లవన్న,జిల్లా నాయ కులు పరశురాముడు,రంగస్వామి,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు,కార్యదర్శి రాము, నాయ కులు అడివి ఆంజనేయులు, జగదీష్, భరాస ఆంజనే యులు,కృష్ణ,మరియు ఆయా మండల,గ్రామ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేసీఆర్ సంక్షేమ పథకాలే పార్టీ గెలుపుకు పునాది

ఉండవల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి విజయుడు గెలుపుకు ప్రాముఖ్యత ఉన్నదని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం అలంపూర్ నియోజకవర్గంలోని తమ అభ్యర్థి గెలుపు కోసం జోరుగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోటీ అభ్యర్థి విజయుడు కార్యకర్తలు అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం బీఆర్ ఎస్

ఊట్కూర్:మండలంలో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తనయుడు చిట్టెం చాణిక్య రెడ్డి మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం చిట్టెం రామ్మోహన్ రెడ్డికి వేయాలని కోరుతూ మండలంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని బిజ్వర్ గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటిటి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

21న గౌడ్స్ సమావేశం

గట్టు:మండలం బోయిలగూడెం గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటే శ్వర స్వామిని దర్శించుకున్న మార్కెట్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్ ముఖ్యమంత్రి బలపరిచిన అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపి ంచాలని బోయిలగూడెంలో మాచర్ల తదితర గ్రామాలలోని గౌడ సోదరులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ నెల 21వ తేదీల గద్వాల సీఎస్ఐవో ఫంక్షన్ హాల్ లో గౌడ్స్ సమావేశం ఉంటుందని ఆయన తెలియజేశారు కనుక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో.. గోవర్ధన్ గౌడ్ రఘు రాజ్ గౌడ్ గట్టు మండల అధ్యక్షులు ఆంజనే యులు గౌడ్. ముని చందర్ గౌడ్ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్ మాచర్ల రాజు గౌడ్. విజయ్ గౌడ్ హరి ప్రసాద్ గౌడ్ గట్టు మండల గౌడ సోదరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యహక్కుల రక్షించే పార్టీ నీ గెలిపించాలి

ఊట్కూర్: బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలని ఓడించాలని ప్రజాస్వామ్య హక్కుల రక్షించి పార్టీని గెలిపించాలని సిపిఐ యంయ ఎల్ ప్రజాపం థా డివిజన్ నాయకులు వెంకట్ రెడ్డి పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ అన్నారు. మండలం, అవుసలోనిపల్లి వల్లంపల్లి గ్రామంలో అసెంబ్లీ ఎన్నికలు మన పార్టీ వైఖరి పై జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. పార్టీ నాయకులు చెన్నప్ప అధ్యక్ష తన జరిగిన సమా వేశంలో వారు మాట్లాడుతూ కేంద్రం అనుసరిస్తున్న బిజెపి విధానం లనింటికి బారాస మద్దతుగా ఉందని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు బాలప్ప,తిమ్మయ్య,చంద్రప్ప బాలరాజు, కృష్ణయ్య, పీడీఎస్‌యూ గ్రామ అధ్యక్షుడు గణేష్,నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

ఊట్కూర్ : నియోజకవర్గ ప్రజలు ఒకసారి ఎమ్మెల్యేగా అవ కాశం ఇవ్వాలని అభివృద్ధి చేసి చూపిస్తానని బి.ఎస్.పి పార్టీ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వి జె ఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని పూలి మామిడి గ్రామంలో ప్రచారం నిర్వహించారు ఏనుగు గుర్తుకు ఓటర్లు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ నాయకులు పాలెం వెంకటయ్య బద్దరి చంద్రశేఖర్ పాల్గొన్నారు

ఎమ్మెల్యేగా గెలిపించండి

ఊట్కూర్ : ఎమ్మెల్యేగా గెలిపించండి నియోజకవర్గానికి అభివృద్ధి వైపు తీసుకు వెళ్లటం ఖాయమని మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు మక్తల్ మండల పరిధిలోని గొల్లపల్లి కాచవార్ బొందల కుంట తదితర గ్రామాలలో ఆయన ప్రచారం నిర్వహించారు ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ బొందల్ కుంట గ్రామానికి రోడ్డు వేస్తానన్నారు ఇతర గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కారం కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే నూతన పథకాల గురించి ప్రజలకు వివరించారు రైతులకు పంటలు పండించుకోవడానికి సాగునీరు సమస్య ఉందని త్వరలోనే ఈ సమస్య పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఆయా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ ధరూర్

గద్వాల పట్టణంలోని సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో పెద్దపాడు, చిన్నపాడు, శెట్టి ఆత్మకూరు, ఎల్లందొడ్డి,గోర్లఖాన్ దొడ్డి, పాతపాలెం, బస్వాపురం, బిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి సంజీవులు, భాస్కర్ రెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, తోట రాముడు, జయలక్ష్మి రెడ్డి, ఆంజనేయులు, లాల్ సాబ్,మాచర్ల లక్ష్మణ్, మద్దిలేటి, శివన్న,శేఖర్,రాజు,కావలి కొండన్న తదితరులు ఉన్నారు.

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూరులోని బి ఆర్ఎస్ యువ నాయకుడు రవికుమార్ తోపాటు దాదాపు 50 మంది మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొక్కు శంకర్ విగ్నేశ్వర్ రెడ్డి లింగం తదితరులు పాల్గొన్నారు

ధరూర్ : ధరూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జుట్టుకురువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కుర్వ మద్దిలేటి, కురువ పెద్ద గుంపు కృష్ణన్న, బోయ గోకారి, చాకలి రాములు, చాకలి గుండాన్న, కురువ నైబోల్ సవరన్న, కొండి నరసి ంహులు, కొండి వినోద్, కొండి దర్శల్లి, కురువ చిన్న ఆంజనేయులు, చాకలి రాములు, తెలుగు బుగ్గన్న తదితరులు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు, శ్రీకాంత్ రెడ్డి, ఆనంద్ గౌడ్, జాకీర్,ఉప సర్పంచ్ సవారన్న, బోయ మల్లన్న, దేవన్న తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ -ధరూరు

మండల పరిధిలోని ధరూర్ ,మార్లబీడు గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. అనంతరం ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేద్దాం గద్వాలను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ధరూరు మండల పరిధిలోని ధరూరు మార్లబీడు గ్రామా లకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ శ్రీరాములు గాళ్ళ ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాములు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఓటు ఎంతో విలువైనది

నవతెలంగాణ -ఉండవల్లి.

ఓటు విలువ ఎంతో ప్రాముఖ్యతమైనది 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు వేసే సరైన నాయకున్ని ఎన్నుకోవాలని మండల అభివృద్ధి అధికారి రమణ రావు అన్నారు. బుధవారం మనపాడు మండల పరిధిలోని జల్లాపురం బోరవెల్లి గ్రామాల్లోని యువకులకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఓటు ఎంతో విలువైన దాని కాపాడాల్సిన బాధ్యత ఓటర్ల పైన ఉన్నదని వారు అన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నీతి నిజాయితీగా యదార్థంగా ఓటు ను వినియోగించు కోవాలని వారు సూచించారు. కొత్తగా ఓటు నమోదు చేసుకున్న యువతీ యువకులందరూ తప్పనిసరిగా ఓటు నమోదు పైన అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది టెక్నికల్ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఓటర్లు పాల్గొన్నారు.

నూతన చర్చ ప్రారంభోత్సవం

నవ తెలంగాణ ఊట్కూర్

మండల పరిధిలోని కొల్లూర్ గ్రామంలో నూతన చర్చ్ (ఇమ్మనుయేలు ప్రార్ధన మందిరం ప్రారంభోత్సవం కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి కొత్తకోట సిద్దార్థ రెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో మండల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

అచ్చంపేటలో వాడిపోతున్న కమలం..,?

- బీజేపీకి రాజీనామా చేసిన శ్రీకాంత్ భీమా.



నవ తెలంగాణ - అచ్చంపేట

ఎస్సీ నియోజకవర్గం అచ్చంపేట లో భారతీయ జనతా పార్టీ బిజెపి కమలం పువ్వు వికసిస్తుందని భావించిన బిజెపి శ్రేణులకు నిరాశ కలిగిస్తుంది. కమలం పువ్వు నల్లమల్ల ప్రాంతంలో వాడిపోతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గత రెండు, మూడు ఏళ్లుగా బిజెపి కార్యక్రమాలు చురుకుగా పాల్గొంటూ.. కొత్త కార్యకర్తలను ఏర్పాటు చేసుకుంటూ, ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పనిచేసిన శ్రీకాంత్ భీమా బుధవారం బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దీంతో అచ్చంపేట నియోజకవర్గంలో శ్రీకాంత్ బీమా ప్రభావంతో కమలం పువ్వు వాడిపోతుందని స్పష్టంగా చెప్పవచ్చు. కమలం పువ్వు, బిజెపి పార్టీ ప్రజాదరణ కోల్పోతుందని తెలుస్తుంది. శ్రీకాంత్ భీమా అచ్చంపేట ఎమ్మెల్యే టికెట్ ఆశించి అనేక ప్రజా కార్యకర్త సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చివరకు బిజెపి పార్టీ అధిష్టానం సతీష్ మాదిగకు అసెంబ్లీ టికెట్ కేటాయించడంతో రాజీనామా చేస్తున్నట్లు విలేకరుల సమావేశంలో ప్రకటించారు. ఏ పార్టీలో చేరుతా అనేది త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, కొత్త కార్యకర్తల ఏర్పాటు చేసుకోవడం జరిగిందని నా వెంట ఉన్న కార్యకర్తలను కాపాడుకుంటారని తెలిపారు. శ్రీకాంత్ బీమా ట్రస్ట్, విలేజ్ డెవలప్మెంట్ ఫౌండేషన్ పేరులతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి,ప్రజలకు చేరువలో ఉంటానని తెలిపారు. మొదటినుంచి అచ్చంపేట టికెట్టు అవకాశం ఇస్తామని చెబుతూ బిజెపి పార్టీ మోసం చేసిందని శ్రీకాంత్ బీమా ఆవేదన వ్యక్తం చేశారు.

నిరంజన్ రెడ్డితోనే వెంకటాంపల్లి అభివృద్ధి

- మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యుష



నవతెలంగాణ- వనపర్తి

ఉమ్మడి పాలనలో తెలంగాణ కు జరుగుతున్న అన్యాయాన్ని చూసి తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు అయితేనే ప్రజల కష్టాలు తీరుతాయాని నమ్మి ఉద్యమ నాయకుడి వెంట అడుగులు వేసి ఉమ్మడి జిల్లాలో తొలి జెండాను ఎత్తుకున్న నాయకుడు ప్రస్తుత మంత్రి, బిఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి నియోజకవర్గం లో, రాష్టంలో పేదల ప్రభుత్వంకు మరోసారి అవకాశం కల్పించాలని మంత్రి కూతురు డాక్టర్ ప్రత్యుష ప్రజలను కోరారు. బుధవారం ఖిల్లా ఘనపురం మండలం వెంకటాంపల్లి గ్రామంలో ఆమె స్థానిక నాయకులతో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్తూ నియోజక వర్గంలో వెంకటంపల్లి లో జరిగిన అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ 27 లక్షల 50 వెలతో ఖిల్లా గణపురం నుంచి వెంకటంపల్లి వరకు బీటీ రెన్యూవల్ రోడ్డు, వెంకటం పల్లి నుండి కమలోద్దినపూర్ వరకు రూ 39 లక్షలతో బీటీ రెన్యూవల్ రోడ్డు, ఎస్సీ యాదవ సాగర కమ్యూనిటీ హాల్ తో పాటు యూత్ భవన నిర్మాణాన్ని నిర్మించడం జరిగిందని ఆమె గుర్తు చేశారు. రూ 43లక్షల 60 వెలతో 11 సీసీ రోడ్డు పనులు, రూ 45 లక్షల 99 వేలతో మిషన్ భగీరథ పనులు చేపట్టి 275 నల్లా కనెక్షన్ల ద్వారా మంచి నీటిని అందిస్తున్నామని ఆమె వివరించారు. ఈనెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఆమె వెంట వెంకటాంపల్లి గ్రామ సర్పంచ్ అరుణ సురేందర్, గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి, ఎంపిటిసి లావణ్య పురుషోత్తం, ఎంపీపీ కృష్ణ నాయక్, జడ్పిటిసి సామ్యా నాయక్, రాష్ట్ర ఆయిల్ ఫారం డైరెక్టర్ లక్ష్మారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ బాలేశ్వర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, సింగిల్ విండో చైర్మన్ మురళీధర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి పురేందర్ రెడ్డి, యువజన నాయకులు నారాయణ, దాస్, కిట్టు పాల్గొన్నారు.

ఊపందుకున్న ప్రచారాలు





నవతెలంగాణ- తాడూరు

తాడూరు మండలంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు నాయకులు గ్రామ గ్రామానికి తిరుగుతూ పార్టీల వాగ్దానాలను అమలు చేస్తామని తిరుగుతూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లా డుతూ ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవడం కొత్త హామీలు నెరవేరుస్తామని చెప్పి కేసీఆర్ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి అధికారంలోకి అభివృద్ధికి మరో పేరు బీఆర్ఎస్అని ఓటర్లను ఆకర్షించుకుంటున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని డబల్ బెడ్ రూములు నిరుద్యోగులు ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి ఏవి అమలు చేయకుండా మళ్ళీ అధికారం కోసం పాకులాడుతున్నారని పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయ కూడదని తెలిపారు. ఓటర్లను అభ్యర్థిస్తూ నాయకులు ముమ్మర ప్రచారం కొనసాగిస్తున్నారు.ఆయా పార్టీల నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలిశెట్టిపల్లిలో..

పొలిటికల్ నిల్



- మున్సిపాలిటీ కాదు గ్రామపంచాయతీ కాదు
- గ్రామ పంచాయతీ పై హామీ ఇస్తేనే ఓటేస్తాం
- ఐదేళ్లుగా అధికారుల పాలన అభివృద్ధి శూన్యం
- ఎటు తేలని ఎమ్మెల్యే హామీ

రాంనగర్


'2019 వరకు ఉమ్మడి గ్రామ పంచాయతీగా ఉన్న పోలిశెట్టిపల్లి.. నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటుతో నేడు ఒంటరయిపోయింది. రాంనగర్ కాలనీ , సీతారాంపూర్ 2 గ్రామ పంచాయతీల ఏర్పాటుకు కారణమైన పోలిశెట్టిపల్లి నేడు గ్రామపంచాయతీ స్థానాన్ని కోల్పోయింది. రాజకీయంగా ఒక వెలుగు వెలిగి విస్తీర్ణంలో విశాలమైనది అని పేరు ఉన్న పోలిశెట్టి పల్లి గ్రామ పంచాయితీ నేడు, అన్ని రకాలుగా తన ఉనికి లేకుండా పోయిందని, గ్రామ అభివృద్ధికి సైతం నోచుకోకుండా ఉన్నదని.. గ్రామస్తులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు." బిడ్డలకు రెక్కలొచ్చి.. పక్షి లాగా ఎగిరిపోతే, చెదిరిన గూడులోన.. బెదిరిన గుండె తోటి, చూపులేని కళ్ళతోటి.. లేవ లేని కాళ్లతోటి, సప్పబడ్డ సొప్పలాగా.. సివరికిట్ట మిగిలిపోతి.."అంటూ పాడిన పాట మా ఊరుకు అక్షరాల.. ఈ చరణాలు పనికి వస్తాయి అంటున్నారు గ్రామస్తులు. పొలిటికల్.. రాజకీయాలంటూ ఎప్పుడు పోటాపోటీగా సందడిగా ఉండే పోలిశెట్టిపల్లిలో నేడు ఏ రాజకీయాలు లేక ప్రజలు దూరంగా ఉంటుండగా పోలిశెట్టిపల్లిలో పొలిటికల్ నిల్ అయిందని వాపోతున్నారు. పంచాయతీగా ఏర్పడాలని గ్రామస్తులు అభిప్రా యపడుతున్న వైనం' నవతెలంగాణ కథనంలో.

నవతెలంగాణ -బల్మూరు

మండల పరిధిలోని పోలిశెట్టిపల్లి గ్రామ పంచాయితీ గత ఐదేళ్లుగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ ఎంపీటీసీ వార్డు మెంబర్లు అనే ప్రజా ప్రతినిధులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామం అచ్చంపేటకు సమీపాన ఉండడంతో గ్రామ పంచాయితీని తీసేసి మున్సిపాలిటీలో కలిపేందుకు అప్పట్లో ప్రభుత్వ ఉత్తర్వులు అందాయని తెలిపారు. మా గ్రామం గ్రామపంచాయతీ గానే ఉండాలని నగర పంచాయతీలో విలీనం చేయరాదని గ్రామస్తులు అందరం పెద్ద ఎత్తున నిరసన తెలపడం జరిగిందని తెలిపారు. అప్పట్లో అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు స్వరమాతో పురపాలక సంఘంలో విలీనం నిలిపివేసినప్పటికీ గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించలేదని తెలిపారు. అటు మున్సిపాలిటీలో గ్రామం విలీనం కాక మరియు ఇటు గ్రామ పంచాయతీగా ఎన్నికలు జరగక ఎటు పాలు పోలేని గ్రామంగా పోలిశెట్టిపల్లి అయిందని వాపోతున్నారు. గతంలో ఉమ్మడి గ్రామ పంచాయితీగా ఉన్న సమయంలో ఆమ్లెట్ గ్రామాలుగా గోపాల్ నగర్ తాండ పోల్సేట్టిపల్లి తాండ ప్రస్తుతం సీతారాంపూర్ తోడేళ్ల గడ్డ తెల్జీరి గుడిసెలు గొల్ల గుడిసెలు గ్రామాలు ఉండేవి గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఎన్నికల సమయంలో ప్రచారానికి వస్తున్న వారందరికీ గ్రామస్తులు పట్టుబట్టి చెబుతున్నామని.. మా గ్రామ పంచాయతీని గతంలో మాదిరిగా గ్రామ పంచా యతీగా



గుర్తిస్తూ ప్రభుత్వం నుండి జీవో జారీ చేయించాలని అలాంటి వారికే తాము ఓటు వేస్తామని డిమాండ్ చేస్తున్నామని తెలి పారు. 2019 సంవత్సరంలోనే మా గ్రామ పంచాయతీని మునిసిపాలిటీలో విలీనం చేయరాదంటూ ఆందోళన చేశామని తాత్కాలిక ఉపశమనంగా విలీనం చేస్తే లేమని ప్రభుత్వం చెప్పినప్పటికీ నేటికీ గ్రామ పంచాయతీగా గుర్తించి ఎన్నికలు నిర్వహించలేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామస్తుల ఓట్లు కావాలంటే మా గ్రామాన్ని గ్రామపంచాయతీగా గుర్తిస్తామని హామీ ఇచ్చిన వారికే ఓట్లు వేస్తామని తేల్చి చెప్తున్నారు.ఇదిలా ఉండగా కాంగ్రెస్, ఆర్ఎస్ పార్టీలవారు గ్రామపంచాయతీగా గుర్తిస్తామని ప్రచారానికి వచ్చిన సమయంలో హామీలు ఇస్తున్నారని అయినప్పటికీ గతంలో బీఆర్ఎస్ వారు హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని తెలిపారు.గత ఐదేళ్లుగా పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో అభివృద్ధి పనులు గాని ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు గాని జరుగుతున్నాయని తెలిపారు. సీసీరోడ్ల నిర్మాణంలో గాని డ్రైనేజీ కాలువల నిర్మాణంలో గాని నాయకులు పనులు చేయించడంతో నాణ్యత



లోపించిందని ఆరోపించారు. అధికారులు తమ సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించామా లేదా అన్నట్టు వెళ్తుంటారని ప్రజాప్రతినిధులు ఉన్నట్టయితే నిలదీసి అడిగేవారమని గ్రామస్తులు తెలిపారు. పోలిశెట్టిపల్లి గ్రామ పంచాయతీ కొనసాగేలా అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హామీ ఇచ్చినప్పటికీ నేటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని గ్రామపంచాయతీ హామీ నెరవేరలేదని గ్రామస్తులు తెలిపారు. మరో రెండు మూడు నెలల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు రానున్న దృష్ట్యా గ్రామ పంచాయతీని గుర్తిస్తూ ప్రభుత్వ నుంచి జీవో విడుదల చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



దౌర్జన్యాలు చేస్తే మంచి నీళ్లు కూడా పుట్టవు

- ఓడిపోతాననే భయంతో అల్లరి సృష్టిస్తున్నావు,
- రేవంత్ ను ఓడించేందుకు నోట్ల కట్టలతో వస్తున్నారు.
- మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతిరెడ్డి,టీపీసీసీ సెక్రెటరీ హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ- కోస్గి

ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ప్రజలపై దౌర్జన్యాలు చేస్తే గ్రామాల్లో మంచినీళ్లు కూడా దక్కవని మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డిలు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేకు ఓడిపోతానని సంకేతాలు రావడంతోనే అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. గొడవ సాంప్రదాయం చేపడితే వారు తవ్వుకున్న గుంతలో వారే పడతారని, దౌర్జన్యాలు చేసి ఓట్లు వేసుకొని రాజ్యం ఏలడం ఎందుకయ్యా అని ఎద్దేవ చేశారు. కార్పొరేటర్ లను తయారు చేశాం ...ఎమ్మెల్యే టికెట్ ఇవ్వనందుకు గుండాల మారుతారా.... ఎమ్మెల్యేగా గెలిస్తే రేపు నీ కూర్చి కావాలంటారు కేసీఆర్ గుర్తించుకో అని అన్నారు. రేవంత్ రెడ్డిని ఓడించేందుకు కేటీఆర్ ,హరీష్ రావు నోట్ల కట్టలతో వస్తున్నారని అన్నారు. నియోజక వర్గంలోని ఇద్దరు సిఐలు ఎమ్మెల్యేకు ఏజెంట్లుగా మారారని కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెడుతున్నారు. ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు జరిపేందుకు పోలీసులు దృష్టి పెట్టడం లేదన్నారు. తక్షణం ఎన్నికల కమిషన్ వారిని తప్పించాలని కోరారు.టీపీసీసీ సెక్రటరీ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం వల్ల ఒక లక్ష డెబ్బై నాలుగు వేల మందికి మేలు జరుగుతుందన్నారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు, ఉద్యోగులకు పదోన్నతులు, బదిలీలను వేసవి సెలవుల్లో చేపట్టడం, ఉద్యోగులకు ఒకటవ తారీఖున జీతాలు ఇవ్వడం, టీఎస్పీఎస్సీ ని ప్రక్షాళన చేయడం, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండరును విడుదల చేయడం, మెగా డీఎస్సీ తో లక్ష ఉద్యోగాలకు నోటిఫికేషన్, మొదలైనవి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేపడుతామని మేనిఫెస్టోను రేవంత్ రెడ్డి విడుదల చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు వార్ల విజయ్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు వెజ్ రాములు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ గోవర్ధన్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోడిగంటి అన్నపూర్ణ హరి, మండల అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్ ఇద్రిస్, అన్న కిష్టప్ప, నాగులపల్లి నరేందర్, రమేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బీజేపీని ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి : కేవీపీఎస్



మహబూబ్ నగర్ :భారత రాజ్యాంగ స్థానంలో మను అధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని, చూస్తున్న బిజెపిని తిరిగి అధికారంలో రాకుండా ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కావలి పరశురాం, మీసాల కురుమయ్య పిలుపునిచ్చారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా సీఐటీయూ కార్యాలయ ఆవరణలో చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కావాలి పరుశురాం మీసాల కురుమయ్య మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజా సంఘాలు సమాజిక సంఘాల ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించి డిసెంబర్ 4న చలో ఢిల్లీ కి తరలి రావాలని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల మీద పెద్ద ఎత్తున దాడులు దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు బాధితులకు రక్షణగా నిలవాల్సిన ప్రభుత్వం దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న పెత్తందారులకు కొమ్ముకాస్తున్నదన్నారు. భారత రాజ్యాంగ హక్కులను అమలు చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం సిద్ధపడటం లేదున్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు మంత్రి కోనేరు రంగారావు కమిటీ భూ సిఫార్సులను అమలు చేయడం కోసం తెలంగాణ ప్రభుత్వం సిద్ధపడలేదన్నారు. దళితుల సమస్యలను ఎన్నికల ఏజెండాలలో చేర్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కరపత్రం ఆవిష్కరణలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆది, విష్ణువర్ధన్ ,వెంకట్ రాములు, సత్యం, కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల వైపు నాయకుల పరుగులు

- ప్రచారంలో వంశీ చంద్ రెడ్డి , సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- కాశిరెడ్డి నారాయణరెడ్డి బాలాజీ సింగ్ ఠాకూర్‌లు
- కల్వకుర్తి నియోజక వర్గం ఆమనగల్ వెల్దండ ,తలకొండ పల్లి, మాడ్గుల, ఆమన్‌గల్ కడ్తల్ పై పట్టు





నవ తెలంగాణ
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

చెయ్యి గుర్తును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. నామినేషన్ పర్వం కోసం ఏర్పాటు చేసిన రాహుల్ గాంధీ బహిరంగ సభ కోసం వేలాది మందిని సమీకరించుకుని ప్రత్యర్థులకు సవాల్ విసరడంలో కసిరెడ్డి నారాయణరెడ్డి విజయం సాధించారు.బరిలో నిలిచిన బీఆర్ఎస్ బిజెపి వంటి ప్రత్యర్థులను గడగడ వనికించారు. అధికార పార్టీ కాకపోయినా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ నుండి పోటీ పడుతున్న ప్రజల నుండి స్పందన బాగా ఉంది.ముగ్గురు బరిలో ఉన్నా కాంగ్రెస్ అభ్యర్థి గా పోటీలో నిలిచిన కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రచారానికి ఎలాంటి ప్రాధాన్యత తగ్గలేదు. గత ఆరు నెలల నుండి ఆయన ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టడంతో ప్రజలలో గుర్తుండి పోయారు. మొదట ఎమ్మెల్సీగా నిధులను పారదర్శకంగా ఖర్చు చేసి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. విద్యా సంస్థల ద్వారా ఆయన అనేకమందికి సహాయ సహకారాలు అందించారు. కసిరెడ్డి నారాయణరెడ్డి పై ప్రజల్లో సానుభూతి మరింత పెరిగింది. పెరిగిన సానుభూతితో, ప్రజల అంగీకారంతో ఆయన అభిమానులతో కలిసి ఎన్నికల విజయం కోసం కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఒక తాటిపైకి తీసుకు రావడంలో ఆయన సఫలమయ్యారు. నామినేషన్ సర్వం విజయవంతంగా ముగించుకొని ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. అధికార పార్టీకి సవాల్ విసిరే విధంగా ఆయన జన సమీకరణ చేయడం నియోజకవర్గం చర్చనీయాంశం అయింది.ముఖ్యంగా ప్రధాన పార్టీలకు దీటుగా కసిరెడ్డి నారాయణరెడ్డి పెద్ద ఎత్తున ర్యాలీ బహిరంగ సభలు ఏర్పాటు చేయడంతో బీఆర్ఎస్, బీజేపీ లకు పరోక్షంగా దెబ్బతగిలింది. ఇంటెలిజెన్స్ నివేదికలు సైతం చూస్తే ఖంగుతినేలా ఆయన ప్రచారం ఉంది. ప్రజా ఆదరణను చూసి ప్రధానపార్టీలు ఆలో చనలో పడ్డాయి. గత రెండు రోజులుగా ఎన్నికల ప్రచారం షెడ్యూల్ బీజీబీజీగా ఉంది. ఇప్పటికే కల్వకుర్తి ఆమనగల్, కడ్తాల్ ,తలకొండపల్లి మాడ్గుల మండలాలల్లో ఆయన విస్తతంగా పర్యటిస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ చేసిన మోసాన్ని ఆ నలుగురు కలిసి ప్రజలకు వివరిస్తున్నారు.ఎమ్మెల్సీగా పై స్థాయిలో ఉన్నప్పటికీ ప్రోటోకాల్ పాటించకుండా అవమానం జరిగేలా స్థానిక ఎమ్మెల్యే వ్యవహరించాడని ప్రజల దృష్టికి తీసుకెళుతున్నారు.ఆ నలుగురు కలిసి చేస్తున్న ప్రచారం ప్రత్యర్థులను ఆలోచనలో పడేసింది. వీటికి తోడు చేరికలు కూడా ఆగడం లేదు. అదే విధంగా పార్టీ నాయకులు చేరికలపై ప్రత్యేక దృష్టి సారించారు. పార్టీకి నిరంతరం సేవలు అందించేందుకు కసిరెడ్డి నారాయణరెడ్డి నిపుణులు కొందరిని రంగంలో దించి నట్టు సమాచారం.

టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



వంగూరు :మండలంలోని వెలుమల్లపల్లి సర్వారెడ్డిపల్లి గాజరా పోల్కంపల్లి రంగాపూర్ తండా గ్రామాలలో జోరుగా బిఆర్ఎస్ ప్రచారాన్ని బుధవారం చేపట్టారు.ప్రతిపక్షాలకు తిరుగులేకుండా కారు సర్కారు ప్రచారం సాగుతుంది అని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి సింగిల్ గాంద్రో చైర్మన్ సురేందర్ రెడ్డి మంద రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో టిఆర్ఎస్ ప్రచారం ముమ్మరంగ సాగుతుందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు.కావున దృడ సంకల్పంతో గడపగడప తిరుగుతూ టిఆర్ఎస్ ప్రచారాన్ని ముమ్మరంగా చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు హమీద్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గణేష్ రావు హరినాథ్ ఎల్లా గౌడ్, జంగయ్య రాజా రంగారావు లింగయ్య రామ స్వామి శ్రీపతిరావు, సత్యం నరసింహారెడ్డి, ఆనంద్ రెడ్డి ,అంకుల్ ,సురేందర్ నిరంజన్, సద్దాం, టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగున్నర కోట్ల బతుకులను మార్చే ఎన్నికలు

- బతుకుదెరువునిచ్చిన ప్రభుత్వానికి అండగా నిలవాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

ప్రస్తుతం నిర్వహిస్తున్న అసెంబ్లీ ఎన్నికలు నాలుగున్నర కోట్ల బతుకులను మార్చే ఎన్నికలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. పెద్ద మందడి మండలం లోని జంగ మాయపల్లి, బలిజపల్లి, పామిరెడ్డిపల్లి, ముందరి తండా, చీకర్ చెట్టు తండా, వీరాయపల్లి, గట్ల ఖానా పూర్, వెల్టూరు, చిన్న ముంగాల్చేడ్, పెద్ద ముంగ్గాల్చేడ్ కన్మనూరు, బాలీద్పల్లి, చిల్కటోనిపల్లి గ్రామాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కష్టాల వెంబడి కాంగ్రెస్ పార్టీ నిలబడలేదన్నారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందన్నారు. తెలంగాణను అడిగిన వెంటనే ఎందుకు ఇవ్వలేదో ప్రజలు గమనించి ఉద్యమాల్లో పాల్గొన్నారు. రైతులు సంతోషంగా ఉంటే సమాజం సంతోషంగా ఉంటుందన్నారు. రైతు బాగుంటే ఊరు బాగుపడ్తదని, సమాజంలోని మిగతా వర్గాలు బాగుంటా యన్నారు. తెలంగాణ గతంలో ఎట్లున్నదో ? ఇప్పుడు ఎట్లున్నదో ప్రజల కళ్ల ముందు కనిపిస్తున్నదని మాంత్రి చెప్పారు. గతంలో పంటలు అంటే ఆంధ్రానే అనుకునే వాళ్లమని, తెలంగాణ వచ్చిన తొమ్మిదేళ్లలోనే ఆంధ్రా వారిని వెనక్కి నెట్టి తెలంగాణ రైతులు పంటలు పండిస్తున్నారన్నారు. ఈ ఏడాది వానలు లేకున్నా 66 లక్షల ఎకరాల్లో వరి సాగవుతున్నదన్నారు. మనకన్నా పెద్దదైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 38 లక్షల ఎకరాల్లో వరి సాగవుతున్నదన్నారు. యాసంగిలో ఆంధ్రాలో 14 లక్షల ఎకరాల్లో వరి సాగైతే తెలంగాణలో 60 ఎకరాల్లో సాగవుతున్నదన్నారు.తెలంగాణ రాకతో పల్లెలు బాగు పడ్డాయన్నారు. పంటచేలు పచ్చగా, కల్లాలు వరి ధాన్యాలతో దర్శనం ఇస్తున్నాయన్నారు. రూ.400కే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. కరంటు సబ్సిడీ భరించినట్లే గ్యాస్ సబ్సిడీ భరించి పేదలకు అందిస్తామన్నారు. గ్రామగ్రామాన కమ్యూనిటీ హాళ్లు, సీసీ రహదారులు, డ్రైనేజీలను నిర్మించామన్నారు. కాంగ్రెస్ పాపాల ఫలితమే తెలంగాణ రైతులు, ప్రజల కష్టాలు, వలసలు వచ్చాయన్నారు. .

వ్యవసాయ కూలీలతో ముచ్చట్లు

పామిరెడ్డి పల్లి గ్రామ శివారులో కొనుగోలు కేంద్రాల వద్దకు పంటను తీసుకుని వచ్చి భోజన సమయంలో రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద నుండి రోడ్డు వైపుకు వస్తున్నా రైతులను చూసిన వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రైతుల దగ్గరకు వెళ్లి మాట్లాడారు. వ్యవసాయం ఇలా ఉందని, రైతులను మంత్రి అడుగగా ఇదంతా మీరు సాగునీరు తీసుకుని రావడం వల్ల ఈ ధాన్యపు రాశులు వచ్చాయని మేము ఎవరు వచ్చిన మేము వాళ్ళను పట్టించుకోము అన్నం పెట్టె రైతన్నలంతా రైతు మంత్రి నిరంజన్ రెడ్డిని మేము గెలిపించుకుంటామని రైతులు హామీ ఇచ్చారు. గ్రామ గ్రామాన మంత్రి నిరంజన్ రెడ్డి కి ఘన స్వాగతంఎన్నికల ప్రచారంలో భాగంగా తమ గ్రామాలకు వస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి గజ మాల, మంగళవారం హారతులు, డప్పులు వ్యాయిదాలతో ఘనంగా స్వాగతం పలుకుతున్నారు.

మంత్రి సమక్షంలో పార్టీలో చేరికలు

పామిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన 10 మంది కాంగ్రెస్ నాయకులు, పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు పామిరెడ్డి పల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రచారంలో మంత్రి వెంట రైతు బంధు సమన్వయ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, సర్పంచులు జయంతి, సతీష్, సత్యం గౌడ్, కోట్ల వెంకటేష్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



బిజినేపల్లి : మండలం గుడ్ల నర్వ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గడపగడప ఏడో రోజు ప్రచారం కార్యక్రమం నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కూచుకుల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోసం గుడ్ల నర్వ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే ఆర్ గ్యారంటీ పథకాలు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు లేట్ల బాలస్వామి, లేట్ల రాములు కిసాన్ మేళ మండల అధ్యక్షులు రామగల మన్యం, అతినారపు సంజీవ ,మాజీ ఎంపీటీసీ గూడ కాశన్నపాకుల అభిరామ్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తా



నవతెలంగాణ -బల్మూరు

మరోసారి బీఆర్ఎస్ గెలిపిస్తే నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. గత పది ఏళ్లలో అచ్చంపేట నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఇంకా ఎంతో అభివృద్ధి చేయవలసి ఉందన్నారు. రైతులకు మహిళలకు మరియు పెళ్లీడు యువతులకు ఆర్థిక సహాయం వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో టిఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
నాగర్ కర్నూల్
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

బిఆర్ఎస్ బీదవారికి చేసింది ఏమీ లేదు : జూపల్లి కృష్ణారావు.

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

టిఆర్ఎస్ పార్టీ ఏర్పడితొమ్మి సంవత్సరాలు అయినా బీదవారికి చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి, ఆదిరాల, బాచారం గ్రామాల లోని బిఆర్ఎస్ చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదెర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జూపల్లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో ఆది నాగులు, పి. రమేష్, ముల్లే శ్రీను,కమతం వెంకటయ్య పాలడుగు కురుమయ్య, పి. శివ, తుర్క దిన్నె శివ,ఎదురపల్లి లోకేష్,తొండి సుధాకర్, ఎలకంటి తిరుపతయ్య మరియు బాచారం, ఆదిరాల గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ శశికళ శివశంకర్, మాజీ ఎంపిటిసి అశోక రెడ్డి,మాజీ ఎంపిటిసి రాములు,విద్య కమిటీ ఛైర్మన్ కూర మల్లయ్య,సింగల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, వార్డ్ మెంబర్ గడ్డిగోపుల వెంకట్,అవగారి లక్ష్మయ్య ,తగిలి బాలస్వామి,కూర బాల చంద్రయ్య,ఎదురపల్లి రాములు, సింగోటి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

పెద్దకొత్తపల్లి : సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు, బుధవారం సంజీవపూర్ గ్రామంలో ప్రచార కార్యక్రమం అనంతరం చంద్రకల్ గ్రామానికి చెందిన జగదీశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీ ముఖ్య అనుచరులు బండి రాములు తో పాటు పలువురు బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ రావు, కొత్త పేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, చంద్రకల్ గ్రామ పార్టీ అధ్యక్షులు వసంతం.స్వామి యాదవ్, రమేష్ రెడ్డి, ,బండి.రవి, నిరంజన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వెంకటయ్యను గెలిపించాలి

కందనూలు : నాగర్ కర్నూలు అసెంబ్లీ స్థానానికి ప్రజా ఏక్త పార్టీ నుండి పోటీ చేస్తున్న రజక ముద్దుబిడ్డ బాచిపూర్ వెంకటయ్యను అఖండ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అసెంబ్లీ బరిలో ఉన్న వెంకటయ్యను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించిన వారిలో నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమిటి శ్రీనివాస్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ,రాష్ట్ర కోకన్వీనర్ ఆటిక్యాల బండలయ్య మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జలనీల నాగన్న ,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గోవిందు బాలస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి బాల కృష్ణ ,జిల్లా కార్యదర్శి గుణ సురేష్ ,నాగర్ కర్నూల్ మండల అధ్యక్షులు కొత్త మల్లేష్. రజకులకు రాజ్యాధికారం కావాలంటే పోరాడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు..నాగర్ కర్నూల్ నియోజకవర్గం ప్రజలను మరియు నియోజకవర్గంలో రజక ఓట్లు ఉన్న ప్రతిఒక్కరు బాచిపూర్ వెంకటయ్య కు ఓట్లు వేసి గెలిపించాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బిజినేపల్లి : మండల సర్వసభ్య సమావేశం గురువారం పి. శ్రీనివాసగౌడ్ గౌరవ అధ్యక్షులు , ఎంపీపీ బిజినపల్లి అధ్యక్షతన తేదీ 16-11-2023 నాడు ఉదయం 10.30 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశము హాలు నందు మండల సాధారణ సర్వసభ్య సమావేశము నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున అందరు గౌరవ ఎంపీటీసీ సభ్యులు , గౌరవ మండల కో ఆప్షన్ సభ్యులు , గౌరవ జడ్పీటీసీ సభ్యులు ,గౌరవ సర్పంచులు సంబంధిత మండల , జిల్లా స్థాయి అధికారులు , పత్రికా విలేఖరులు నిర్ణీత సమయానికి హాజరై సమావేశమును విజయవంతము చేయగలరని కోరనైనది.

టిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ గూటికి

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం పిరట్వానిపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు మెంబర్ మరియు ముఖ్య నాయకులు గువ్వల బాలరాజు వైఖరి నచ్చక ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఉప్పునుంతల మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ లో యువకులు చేరిక

నవ తెలంగాణ -వంగూరు

వంగూరు మండల కేంద్రం లో ఉన్న యువత మరియు ముదిరాజులు బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు గణేష్ రావు, గ్రామ సర్పంచి అక్కి లావణ్యపెల్లగౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు హమీద్ మరియు బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేసిఆర్ పాలనకు ఆకర్షితులై ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరారు.

ప్రత్యేక తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసమే :ఎమ్మెల్యే

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసమేనని అందుకోసం పలు సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి వాటిని అమలు పరుస్తూ తెలంగాణను ముందుకు తీసుకుపోతున్న వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే అభ్యర్థి బీర%శీ% హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సంజీవపూర్ గ్రామం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులతో, నాయకులతో కార్యకర్తలతో కలిసి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ టిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా అయిన తర్వాత తర్వాత మీ గ్రామాన్ని గ్రామపంచాయతీగా చేశానని, కొత్త గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించుకుంటున్నామని అలాగే10 లక్షలతో బ్రిడ్జి నిర్మాణాన్ని నిర్మించుకున్నామని వీధి వీధిలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసుకున్నామని అయినా అన్నారు. గతంలో పెన్షన్ల కోసం కానీ ఏ పనికైనా చంద్రకల్ గ్రామానికి వెళ్లే వారమని, ఇప్పుడు గ్రామపంచాయతీ ఏర్పాటు చేసినందువల్ల గ్రామంలోనే అన్ని పనులుజరుగుతున్నాయని ఆయన అన్నారు.పెన్షన్లు తీసుకోవడం కోసం చంద్రకల్ దాకా పోయే అవసరం లేకుండా మీ ఊరిలోనే పెన్షన్లు ఇస్తున్నారని ఆయన అన్నారు.నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత చేసిన అభివృద్ధి కళ్ల ముందే ఉందని,మరొక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని. గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందాం అని. అందుకోసం కారు గుర్తుపైన ఓటు వేసి, వేయించి నన్ను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను బీరం హర్షవర్ధన్ రెడ్డి కోరారు. ఈ కార్య క్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గణేష్ రావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, పేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి భాగ్యమ్మ కురుమయ్య మాజీ జెడ్పిటిసి సింగార వెంకటయ్య యాదవ్, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, మండల యువ నాయకులు, రవి నాయక్ గుజ్జల పరమేష్, బెట్టరి నాగరాజు, రమేష్ రెడ్డి గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగా సర్వసభ సమావేశం

నవ తెలంగాణ- వంగూరు

సర్వసభ సమావేశం ఎంపీపీ బీమమ్మ అధ్యక్షతన బుధవారం వంగూరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం నందు సర్వసభ సమావేశం నామ మాత్రంగా నిర్వహించారు . ప్రజా ప్రతినిధులు అధికారులు ఎవరు కూడా పెద్ద ఎత్తున రాకపోవడంతో కేవలం 9 అంశాలపై నామమాత్రంగా సర్వసభ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది . ఏదేమైనా పటికి ప్రజలకు కనీస అవసరాలు తీర్చటంలో ముందుండి ప్రజ సమస్యలను తీర్చాలని ఎంపీపీ సూచించారు. విద్య వైద్యం నిధులు నియామకాలు సంక్షేమ ఫలాలు ప్రజలకు అందే విధంగా చూసుకుంటానని ఆమె అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లాకు ఆప్షన్ సభ్యులు హమీద్ సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి ఎంపీ ఓ కృష్ణయ్య సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు

కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు ..

. నవతెలంగాణ వంగూరు

. కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలి ఎంపీటీసీ రమేష్ గౌడ్ అన్నారు .అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. బుధవారం వంగూరు మండల కేంద్రంతో పాటు మాచినోనిపల్లి గ్రామంలో కాంగ్రెస్ గడపగడప తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించి ఆరు గ్యారంటీలను ప్రజల ముందుకు తీసుకువెళ్లారు. రానున్న మంచి రోజులు కాంగ్రెస్ వైపే ఉన్నాయని, కావున ప్రతి ఒక్క కాంగ్రెస్ టీఆర్ఎస్ శ్రేణులు నడుం బిగించి ఒక ఉద్యమంలా పనిచేసే డాక్టర్ వంశీకృష్ణను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ హరీష్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి షేర్ ఖాన్ యాదయ్య రఫీ శ్రీశైలం రమేష్ గాఫూర్ ఖయ్యూం పెంటయ్య జానీ మల్లేష్ తదితరులు ఉన్నారు

అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కు సిబ్బంది సంసిద్ధం కావాలి

నవతెలంగాణ కందనూలు

డిసెంబర్ 3న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ను పగడ్బందీగా నిర్వహించేందుకు సంసిద్ధం కావాలని అదనపు కలెక్టర్ కె సీతారామారావు పేర్కొన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో ఈ నెల 30 న జరగనున్న సాధారణ శాసనసభ పోలింగ్ సంబంధించి, డిసెంబర్ 3వ తేదీన నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మూడు నియోజకవర్గాల కౌంటింగ్ నిర్వహణ లో భాగంగా కౌంటింగ్ విధులు నిర్వహించే కౌంటింగ్ సహాయ కౌంటింగ్ సూపర్వైజర్లు, మైక్రో అబ్జర్వర్లకు మొదటిసారి శిక్షణా తరగతులు నిర్వహించి కౌంటింగ్ నిర్వహణపై సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు మాట్లాడుతూ..నాగర్ కర్నూలు జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 3న వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కౌంటింగ్ నిర్వహణకు విధులు కేటాయించిన కౌంటింగ్ సిబ్బంది నిష్పక్ష పాతంగా కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం వారి ఎన్నికల నియమావళి పై రూపొందించిన మాన్యువల్ పై పూర్తి అవగాహనను ఏర్పరచుకొని పగడ్బందీగా ఎన్నికల కౌంటింగ్ జరపాలన్నారు సమావేశంలో .మాస్టర్ ట్రైనర్ బాలరాజ్ ,ఎన్నికల శిక్షణా పర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు, ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతు కంటనీరు

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం పెనిమిల్ల గ్రామానికి చెందిన పాడి రైతు షేక్ జాన్మియా మూడు పాడి బర్రెలతో జీవనోపాధిగా జీవనం కొనసాగిస్తున్నారు. మంగళవారం యధావిధిగా బర్రెలను మేపుతుండగా సాయంత్రం ఐదు గంటలకు సదరు రైతుకు చెందిన బండ మీద ఉన్న విద్యుత్ వైర్లు చేతికి అందే విధంగా వాగు దగ్గర కరెంటు వైర్లు తేలి అక్కడక్కడ జాయింట్లుగా నిర్లక్ష్యంగా ఉండి పాడి రైతు కండ్ల ముందే తన బర్రెకు తగిలి విలవిల కొట్టుకొని చనిపోయినట్లు పాడి రైతు తెలిపారు. విద్యుత్ వైర్లను పట్టి పాడి రైతు హడావిడితో విద్యుత్ తీగలను లాగడానికి ప్రయత్నించగా రైతుకు కూడా విద్యుత్ షాక్ కు గురై పాడి రైతు అవస్థ గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పాడి రైతు జాన్మియాను అదే గ్రామానికి చెందిన ప్రైవేటు దావకానలో చేర్పి వైద్యం అందించామన్నారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ బర్రె సుడితో ఉందని, బర్రె ఇలువ 50వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం అందించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని పాలకులను వేడుకున్నారు. ప్రభుత్వ అధికారులు, పాలకులు, ప్రజా ప్రతినిధులు ఇప్పటివరకు ఎవ్వరు స్పందించలేదని బుధవారం చరవాణిలో ఓ పత్రిక విలేకరులతో వాపోయారు.

బిఆర్ఎస్ గడప గడపకు ప్రచారం

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం దేవదారికుంట గ్రామంలో బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేశారు. గ్రామ ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీకి కట్టుబడి ఉన్నామని కెసిఆర్ నాయకత్వంలో కారు గుర్తుకు ఓటు వేస్తామని అచ్చంపేట నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గువ్వల బాలరాజుకి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని ఇంటింటికి చెప్పడం జరిగింది. కెసిఆర్ ప్రభుత్వంలో మేము అనేక సంక్షేమ పథకాలు అనగా కళ్యాణ లక్ష్మి రైతుబంధు, రైతు బీమా, వికలాంగు పెన్షన్, వితంతు పెన్షన్, ఓల్డ్ ఏజ్ పెన్షన్, అనేక సంక్షేమ పథకాలు తీసుకుంటున్నామని దేవదారికుంట గ్రామ ఓటర్లు చెప్పడం జరిగింది కావున మేమందరం ఈసారి కారు గుర్తుకు ఓటు వేసి గువ్వల బాలరాజు ను గెలిపించి కెసిఆర్ ను కానుకగా ఇస్తామని దేవదారికుంట గ్రామ ప్రజలు తెలియపరిచారు.

గువ్వల వైఖరి నచ్చక కాంగ్రెస్ లోకి

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం గుట్ట మీద తాండ బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి ఆగని వలసలు దేవదారికుంట, గుట్ట మీద తాండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గువ్వల బాలరాజు వైఖరి నచ్చక బుధవారం గుట్ట మీద తాండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, జడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి సమక్షంలో సభావట్ చంద్రు,నవీన్,ఆర్ రవీందర్, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈకార్యక్రమంలో సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం రావాలి

నవతెలంగాణ - ఉప్పునుంతల

ఉప్పునుంతల మండలం జప్తి సదగోడు గ్రామ ప్రజలు అందరూ ఏకమై బుధవారం బ్రహ్మరథం పాడుతున్నారు. ఆనాటి ఇందిరమ్మ సంక్షేమ పథకాలే ఈనాటి వరకు కనపడుతున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గడపగడపకు తిరిగారుతెలంగాణ వాస్తే మా బతుకులు మారుతాయి అని ఆశ పడ్డాం, బంగారు తెలంగాణ బందీ అయింది. ఇంటింటి ప్రచారం లో పాల్గొని రేపు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన మరుసటి రోజే హస్తం గుర్తు రావాలి...అభివృద్ధి జరగాలి.జై కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిక్కుడు వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించుకొని తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

7
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
గురువారం | నవంబర్ 16, 2023 | www.navatelangana.com

అంతర్జాతీయ పోటీలకు వనపర్తి జిల్లా క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ- పెబ్బేరు





గ్రామీణ మట్టి పరిమళాలు అంతర్జాతీయ స్థాయిలో మెరువనున్నారు. వనపర్తి జిల్లాకు చెందిన ఐదుగురు క్రీడాకారులు టార్గెట్ బాల్ పోటీల్లో సెలెక్ట్ అయ్యారు. సింధు (కంచిరావుపల్లి) పూజ (గోపాలదిన్నె)వంశీ (పెబ్బేర్)ఈ ముగ్గురు సీనియర్ కేటగిరీకి సెలెక్ట్ కావడం జరిగింది. లోకేష్ (పాత పల్లి) గౌతం (శ్రీరంగాపూర్) ఈ ఇద్దరు క్రీడాకారులు జూనియర్ కేటగిరికి సెలెక్ట్ అయ్యారు. ఈ గ్రామాల్లోకి చెందిన క్రీడాకారులు టార్గెట్ బాల్ లో ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ పోటీలకు సెలక్ట్ అయ్యారు. నేపాల్ లో రాజధాని ఖాట్మండు డిసెంబర్ 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు జరిగే జరుగుతున్న అంతర్జాతీయ సాయి టార్గెట్ బాల్ పోటీల్లో పాల్గొని అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు. గత నెల అక్టోబర్ లో శిరిడి లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఈ ఐదుగురిని ఎంపిక చేసినట్లు ఈ విషయాన్ని తెలియజేసిన తెలంగాణ టార్గెట్ బాల్ జనరల్ సెక్రెటరీ ప్రెసిడెంట్ వినోద్ రెడ్డి వనపర్తి జిల్లా టార్గెట్ బాల్ సెక్రెటరీ ఉమా శంకర్ ప్రెసిడెంట్ వి నరసింహ ఈ వెంకటేష్ తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా కీర్తిశేషులు జనంపల్లి వెంకటరెడ్డి, జ్ఞావ కార్థంతో కబడ్డీ పోటీలను నిర్వహి ంచారు గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి బాలరాజు టీంకు షీల్డ్ తో పాటు 5000 రూపాయల నగదు రెండో బహుమతి వెంకటేష్ టీంకు షీల్డ్ తో పాటు 3000 రూపాయల నగదును తూముకుంట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎండి సర్దార్ అందజేశారు అదేవిధంగా పుల్గర్ చర్ల గ్రామంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బి ఆర్ ఎస్ మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, యువ నాయకులు బాబు రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, సత్యం, రవీందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కు ఓటేస్తే కటిక దరిద్రంగా మారాల్సి వస్తది

నవతెలంగాణ- మదనాపురం

కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ట్లైతే మళ్ళీ పాత రోజుల లాగా దరిద్రమైన జీవనం గడపాల్సి వస్తదని జిల్లా రైతు బందు సభ్యులు రవీందర్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలం లోని దుప్పల్లి గ్రామంలో సర్పంచ్ శివ శంకర్,గ్రామ ఇంచార్జీ నాగన్న యాదవ్‌లతో కలిసి బుదవారం నాడు దేవం˜కద్ర బిఆర్ఎస్ ఎమ్మె ల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేపట్టారు.నియోజ కవర్గాన్ని గత పాలకులు ఏనాడు పట్టించుకొలేదని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ఆల వెంకటేశ్వర్ రెడ్డి నిత్యం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధిని సాధికారత చేశారన్నారు.కేసిఆర్ సారథ్యంలో సంక్షే మ పథకాలను అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతు న్నారని,, అలాంటి నేతను మళ్ళీ మూడోసారి గెలిపించాలని కోరారు.రైతు బందు, రైతు భీమా, 24గంటల కరెంటు, మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మి వంటి పధకాలను బిఆర్ఎస్ బ్రహ్మాండంగా అమలు చేస్తూ దేశంలోని ప్రజల చేత తెలంగాణ రాష్ట్రం పేరెన్నిక గంటుందని వెల్లడించారు. అనంతరం మేనిఫెస్టో పథకాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వెంకట్రాములు యాదవ్,గ్రామ అధ్యక్షులు ప్రవీణ్ చారి,ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ,నాయకులు, యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు స్థలాలను కేటాయించాలి: సీపీఐ

నవతెలంగాణ- వనపర్తి : జిల్లాలోని ప్రతి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం స్థలాలను కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి. కళావతమ్మ డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత కొన్ని ఏళ్లుగా ఖరీఫ్ రబీ సీజన్లో సింగిల్ విండోలు, ఐకెపి(గ్రామ మహిళ సమాఖ్య)ల ద్వారా ప్రభుత్వం మద్దతు ధరకు వరి ధాన్యం సేకరిస్తున్నదని తెలిపారు. అద్దె స్థలాలలో కేంద్రాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. పలుచోట్ల స్థలాలు అనువుగా లేవని, మరికొన్ని చోట్ల రైతులే స్థలాలకు అద్దె కడుతున్నారన్నారు. పాన్గల్ మండలం కేతేపల్లిలో ధాన్యం పోసుకునేందుకు తగిన స్థలం లేదన్నారు. గతంలో బీసీ ప్లాట్ల స్థలంలో ధాన్యం పోసేవారని, ఇప్పుడు ప్లాట్ల స్వాధీనంతో పట్టాదారులు అభ్యంతరం చెబుతున్నారని తెలిపారు.

వీపనగండ్ల మండలం గోపాలదిన్నె గ్రామంలో రైతులు పట్టాదారులకు అద్దె చెల్లించి ధాన్యం పోసుకుంటున్నారని గుర్తు చేశారు. గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామం ధాన్యం పోసుకునేందుకు అద్దెకు తీసుకున్న స్థలం పల్లంగా ఉండటంతో బురదమయమై గత ఏడు ధాన్యంలో నీరు నిలిచి రైతులు కష్టాలు పడ్డారన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం తీసుకు వెళ్లేందుకు లారీలు దిగబడటంతో రైతులు పడిగాపులు కాయాల్సి వచ్చిందన్నారు. ఇప్పుడు జిల్లాలోఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెరుస్తున్నారని పలుచోట్ల సమస్యలు ఉన్నాయని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంతేగాక ధాన్యం కొనుగోలు ప్రతి ఏడు నిరంతర ప్రక్రియ గా మారినందున కొనుగోలు కేంద్రాలకు శాశ్విత ప్రాతిపదికన స్థలాలు కేటాయించి ఇబ్బందులు తీర్చాలని కోరారు.

వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వాలి

వంట గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలని పి. కళావతమ్మ డిమాండ్ చేశారు. కేంద్రం 1210 రూపాయలకు సిలిండర్లను ఇస్తోందని, ఇప్పుడు బీఆర్ఎస్ రూ.లు 400 కు, కాంగ్రెస్ 500 కు సబ్సిడీపై సిలిండర్ ఇస్తామని ఎన్నికల ప్రణాళికల్లో పెట్టారని, జనాభాలో సగభాగమైన మహిళలకు వంటకు సౌకర్యాన్ని ఇచ్చే సిలిండర్లను 100శాతం రాయితీపై ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లును సమర్థించిన ప్రధాన పార్టీలు ఎన్నికల్లో కనీసం 20% టికెట్లు కూడా మహిళలకు ఇవ్వలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ఆరుగురు కాంగ్రెస్ 12 మంది మహిళలకే టికెట్లు ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ సీట్లు ఉండగా 75 నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారని రాష్ట్రంలో కూడా పురుషులకంటే మహిళా ఓటర్ల సంఖ్య అధికమన్నారు. నాయకులు జయమ్మ, వంశీ, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ నా పాత్ర ఉంది: జూపల్లి కృష్ణారావు



వీపనగండ్ల: రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అమలు అవుతుంది అంటే దాంట్లో నా పాత్ర కూడా ఉందని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండల పరిధిలోని తుంకుంట గ్రామంలో కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గెలిపించాలని ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు సందర్భంగా గ్రామంలో భారీ ఎత్తున ప్రజలు కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా, కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, గతంలో కాంగ్రెస్ పార్టీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు విద్యుత్ బకాయిలపై పోరాటం చేసి జైలుకి వెళ్లానని అన్నారు దాంట్లో భాగంగానే రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అమలవుతుందంటే నా పాత్ర కలిగి ఉందన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో కెఎల్ఐ ప్రాజెక్టు ప్రతి సెంట్ భూమికి సాగునీరు అందించడం జరిగిందన్నారు. కేఎల్ఐ ఆయకట్టు పెంచి తూముకుంట గ్రామానికి కూడా సాగునీరు అందించాలన్నారు. గతంలో నేను ఎమ్మెల్యే గా ఉన్న ఎక్కువసార్లు ప్రతిపక్ష హెూదాలని ఉన్నానని నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశానని అన్నారు కానీ నేడు రైతులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని రైతులకు న్యాయం చేయలేని అసమర్ధుడు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని విమర్శించారు. ప్రజల సమస్యలు పరిష్కారం చేయలేక చేతకాక ఎమ్మెల్యే అమ్ముడు పోయాడని ఎద్దేవా చేశారు. తన ఏం లోని కొల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టి ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓట్లు వేసి గ్రామంలో అధిక మెజార్టీ ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల బీరయ్య యాదవ్, మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, చిన్నపాగ మౌలాలి, పలుసరామన్ గౌడ్, సారంగ జయప్రకాష్ చిన్న రాంబాబు, మోహన్, కృష్ణ పాల్గొన్నారు

18న అలంకరణ మహోత్సవం



ఆత్మకూరు: కురుమూర్తి స్వామి జాతర మహెూత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరి ప్రధాన ఘట్టమైన శ్రీ కురుమూర్తి స్వామి అలంకరణ ఊరేగి ంపు మహెూత్సవం ఈ నెల 18న నిర్వహించున్నట్టు స్వర్ణకారుల సహకార సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, సేవా అవార్డు గ్రహీత గాడి లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మాదిరి ఆత్మకూరు పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్ నుండి ఆభరణాలు గాడి వంశీయులు చెందిన గాడి లక్ష్మీనారాయణ అలంకరణ ఆభరణాలు కురుమూర్తి స్వామి దేవాలయం వరకు చేరుటకు ఊరేగింపుగా బందోబస్తుతో బయలుదేంరునని తెలిపారు. కావున కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పోటీ అభ్యర్థుల జాబితా ప్రకటన

నవతెలంగాణ- కందనూలు

అభ్యర్థుల నామినేషన్ ఉపసంహరణకు తుది గడువు పూర్తి అవడంతో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ బుధవారం సాయంత్రం మీడియాకు విడుదల చేశారు. ఐ డి.ఒసి. లోని ఎన్.సి.సి సెంటర్లో కలెక్టర్ మీడియా సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో మొత్తం 30 మంది నామినేషన్లు వేయగా పత్రాలు సరిగ్గా లేవని 7 మంది నామినేషన్లు తిరస్కరించగా మిగిలిన 23 మందిలో నేడు 8 మంది నామినేషన్లు ఉపసంహరించుకోవడం జరిగిందన్నారు. పోటీలో 15 మంది ఉన్నారని వారికి గుర్తులు సైతం నిబంధనల మేరకు కేటాయించడం జరిగిందన్నారు.అచ్చంపేట నియోజకవర్గంలో 17 మంది నామినేషన్లు వేయగా స్క్రూటినీలో 2 నామినేషన్లు తిరస్కరించగ ఈ రోజు ముగ్గురు నామినేషన్లు విత్ డ్రా చేసుకోవడం జరిగింది. పోటీలో 14 మంది ఉన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో 18 మంది నామినేషన్లు వేయగా స్కృతినిలో 3 నామినేషన్లు తిరస్కరించగా నేడు నలుగురు అభ్యర్థులు ఉపసంహరణ చేసుకున్నారు. కొల్లాపూర్ నియోజ కవర్గంలో సైతం 14 మంది పోటీలో ఉన్నారని తెలిపారు. అర్హులైన ఓటర్లు



ఓటు హక్కును వినియోగించుకునేందుకు జిల్లాలో 793 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 81-నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో 259 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా 82-అచ్చంపేట నియోజకవర్గలో 265 పోలింగ్ కేంద్రాలు, 85-కొల్లాపూర్ నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలో 73 అర్బన్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 31,అచ్చంపేట నియోజకవర్గంలో 20, కొల్లాపూర్ నియోజకవర్గంలో 22 అర్బన్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 720రూరల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని చెప్పారు. జిల్లాలో స్త్రీ పురుషుల ఓటరు నిష్పత్తి 984 ఉన్నారు. జిల్లాలో 309 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగ గుర్తించటం జరిగిందని మరో 100 పోలింగ్ కేంద్రాలు పెరగవచ్చు అన్నారు. ఓటరు భయంతో బయటికి వచ్చి ఓటు వేయలేని అతి సమస్యాత్మక ప్రాంతాలు లేవని ప్రకటించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 108, అచ్చంపేట నియోజకవర్గంలో 80, కొల్లాపూర్ నియోజ కవర్గంలో 121 సమస్యాత్మక కేంద్రాలు గుర్తించినట్లు చెప్పారు. జిల్లాలో 709076 ఓటర్లు ఉండగా 357226 పృషులు ఉండగా 351838 మంది మహిళల ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. ఇతరులు 12 మంది ఓటర్లు ఉన్నారు. 19 మంది ప్రవాస భారతీయుల కు చెందిన ఓట్లు, 588 సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు.ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశా ంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అదేవిధంగా నవంబర్ 30 నాడు ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఎన్నికలకు ప్రతి ఒక్కరు సహకరించాలి : కలెక్టర్

వనపర్తి : ప్రజాస్వామ్యంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఓసి లోని మీడియా సెంటర్ లో ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, రిటర్నింగ్ అధికారి ఎస్ తిరుపతి రావు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మీడియా సమావేశంలో మాట్లాడారు. వనపర్తి జిల్లాలో ఎన్నికలు సజావు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో ఎంసీసీ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయడానికి ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు 24/7 నిరంతరం పర్యటిస్తూ మోడల్ కూడా కండక్ట్ నిబంధనలను ఉల్లంఘించిన వాటిపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లాలో 9212490 రూపాయల డబ్బులు సీజ్ చేసినట్లు, 281 మద్యం కేసులు నమోదయ్యా అని 43315.10 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు సూచించారు. సి.విజిల్ యాప్ ద్వారా 64 ఫిర్యాదులు, 1950 ద్వారా 1 ఫిర్యాదును పరిష్కరించినట్లు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలను మాలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని, వనపర్తి లో 135654 మంది పురుష ఓటర్ లు, 135491 మంది స్త్రీ ఓటర్ లు, 6 మంది ఇతరులు మొత్తం 271151 మంది ఓటర్లు ఉన్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు ప్రతి



ఇంటికి చేరేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మీడియామిత్రులకు కోరారు. వనపర్తిలో గతంలో కంటే అధిక శాతంగా ఓటు నమోదు అయ్యేలా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని, ఎన్నికలు నిష్పక్షపాతంగా పరదర్శకంగా ప్రజాస్వామ్య యుతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ రక్షిత కే.మూర్తి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా ఎన్నికలు జరగడానికి పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని అన్నారు. వనపర్తి జిల్లాలో జూన్ నెల నుండే పోలీస్ ఎన్ఫోర్స్మెంట్ చర్యలను చేపడుతున్నామని ఇప్పటివరకు జిల్లాలో 1890 బైండోవర్లు చేశామన్నారు.

స్లిప్‌లు నిర్దేశించిన సమయంలో

ప్రతి ఓటరుకు చేరాలి

వనపర్తి ఐడిఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వనపర్తి జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల నామకరణం, లొకేషన్ మార్పులకు సంబంధించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ బుధవారం సమావేశమయ్యారు. వనపర్తి జిల్లా పరిధిలోని పోలింగ్ స్టేషన్ ల నామకరణం లొకేషన్ ల మార్పు కు సంబంధించి సీఈవో హైదరాబాద్ కు ప్రతిపాదనను పంపుటకుగాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చిస్తూ తగు సలహాలు సూచనలు కోరారు. వనపర్తి జిల్లా యందు 6 పోలింగ్ కేంద్రాల లొకేషన్ మార్పుపై చర్చించారు. వనపర్తి జిల్లా పరిధిలోని కొల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పోలింగ్ స్టేషన్ 188ని అంగన్వాడి స్కూల్- బిల్డింగ్కు మార్చేటకు రాజకీయ పార్టీ ప్రతినిధులందరూ ఏకాభిప్రాయంతో అంగీకరించారని తెలిపారు. వనపర్తి జిల్లా పరిధిలోని 24 పోలింగ్ కేంద్రాల నామకరణాలలో మార్పులు చేయుటకు చర్చించారు. జిల్లాలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు నిర్దేశించిన సమయంలో ప్రతి ఓటర్ ఇంటికి చేరేలా అన్ని ఏర్పాట్లను చేశామని జిల్లా కలెక్టర్ సూచించారు. ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పు లో ఓటర్ కు సంబంధించిన సమాచారం ఉంటుంది కావున ఓటరు సులభంగా ఓటు వేయవచ్చని సూచించారు.

'కారు గుర్తుకే ఓటేద్దాం.. గద్వాలను అభివృద్ధి చేసుకుందాం'

- ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవతెలంగాణ- గట్టు

మండలం పరిధిలోని తారాపురం, జోగన్ గట్టు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గ్రామాలలో పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే మాటాడుతూ సాగు, తాగునీటి నీటి సమస్యలు శాశ్వత పరిష్కారంతోపాటు నిరంతర విద్యుత్ సరఫరా ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. మళ్ళీ అధికారంలోకి రాగానే పెన్షన్ ల తోపాటు 400 రూపాయలకే గ్యాస్ సిలెండర్, ప్రతి కుటుంబానికి ఉచితంగా జీవితభీమా సదు పాయం అమలులోకి వస్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు ఎంపీపీ విజయ్ జెడ్పిటిసి బాసు శ్యామల, వైస్ ఎంపీపీ సుమతి, సింగల్ విండు చైర్మన్ వెంకటేష్, మండలం పార్టీ అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు, సర్పంచ్ నల్లన్న గౌడ్, ఎంపీటీసీ రంగస్వామి , జడ్పీకో. ఆప్ నెంబర్ ఇమాన్ ఉపసర్పంచ్ అంజి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామాంజనేయులు, అంగడి బసవరాజ్,బజారి,రాము, ఆలీ, జగదీశ్వర్ రెడ్డి, వెంకటన్న గౌడ్, హనుమంత రెడ్డి, మోహన్ గౌడ్, సురేష్,శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, రాజప్ప,నాగయ్య,ఆనంద్ పాల్గొన్నారు.

120 మంది కాంగ్రెస్‌లో చేరిక

నర్వ : పది సంవత్సరాలలో మక్తల్ నియోజకవర్గం అభివృద్ధి వెనక పడ్డదని నర్వ పిఏసిఎస్ మాజీ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మంత్రి అన్నారు.నర్వ మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని రాయికోడు తదితర గ్రామాలలో బుధవారం శాసనసభ ఎన్నికల ప్రచారం నివసించారు.గత పది సంవత్సరాల నుండి మక్కా నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగింది ఏమీ లేదన్నారు.అభివృద్ధి జరగకపోవడంతో పాటు పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు లేకపోవడంతోనే పార్టీని వీడి ఇతర పార్టీలోకి వలసలుకోవడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల అభిప్రాయం ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.ఈ ప్రచారంలో భాగంగా ఈ ప్రస్తుత నర్వ ఎంపీపీ,పిఏసిఎస్ చైర్మన్ స్వగ్రామంలో అధికార బీఆర్ఎస్ పార్టీని వీడి సుమారుగా 150 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన గ్రామ సర్పంచ్ డి సుశీల శ్రీనివాసులు,ఉప సర్పంచ్ తాయన్న గౌడ్ , రైతుబంధు గ్రామ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మరో నలుగురు వార్డు సభ్యుల తో పాటు ఇతర నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రచార కార్యక్రమంలో ఎన్నికల మండల ఇన్చార్జి పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి,వివేకవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు కాజా మైనుద్దీన్, సత్య రెడ్డి,నారాయణరెడ్డి,డాక్టర్ వెంకటేష్, జబ్బార్, మల్లేష్ యాదవ్,డి రాములు, రసూల్, పి రవి, పి ఆనంద్, మన్సూర్ పాషా పాల్గొన్నారు.

శ్రీనివాస రెస్టారెంట్ అండ్ బార్ సీజ్

నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి పట్టణంలోని కొత్తకోట రోడ్డు వైపు గల శ్రీనివాస రెస్టారెంట్ అండ్ బార్ మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నందున బుధవారం సీజ్ చేసినట్లు జిల్లా ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కే.ప్రభు వినయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బార్ అండ్ రెస్టారెంట్లను ఎవరు నడిపిన సీజ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

కురుమూర్తి జాతరకు ప్రత్యేక బస్సులు

కందనూలు : నాగర్ కర్నూల్ పట్టణ మరియు పరిసర ప్రాంతాల ప్రయాణికులకు తేదీ 19.11. 2023 ఆదివారం రోజున కురుమూర్తి జాతర ఉద్దాలు ఉన్నందున టిఎస్ఆర్టిసి నాగర్ కర్నూల్ డిపో నుండి తేదీ 18.11. 2023 నుండి 20.11. 2023 వరకు స్పెషల్ బస్సులు నడపబడును.. అదేవిధంగా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచుతామని డిపో మేనేజర్ గారు తెలియజేశారు.. ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాలలో ప్రయాణం చేయరాదు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలి సురక్షితంగా గమ్యం చేరాలని తెలిపారు. అదేవిధంగా అక్టోబర్ నెలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బ్రెస్ట్ కే ఎం పి ఎల్, డ్రైవర్స్ బెస్ట్ ఈ పీకె తెచ్చిన కండక్టర్స్ కు జిల్లా రవాణా శాఖ అధికారి ఎర్రిస్వామి ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమానికి గ్యారేజ్ భాస్కర్, పరుశురాం , యాదయ్య ల తోపాటు,వి.స్. నారాయణ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో బీ.వార్డు మెంబర్లు..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ చెందిన బీఆర్ఎస్ వార్డు మెంబర్ అనంత రాములు, బొల్లంపల్లి యాదవ సంఘం అధ్యక్షులు పర్వతాలు నాయకులు వెంకటయ్య, అర్జునయ్య , వెల్డింగ్ జంగయ్య తదితర నాయకులు అధికార పార్టీని వీడి కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ వావిళ్ళ సంజీవ్ కుమార్ యాదవ్ , ఎంపీటీసి వెంకట్ రెడ్డి , మాజీ ఎంపీపీ జయ ప్రకాష్ ,జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ , నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

నర్వ : నర్వ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగిస్తున్నారు.ఎన్నో ప్రభుత్వ పథకాలు తీసుకొచ్చారని, మళ్లీ ఇంకోసారి మన ముఖ్యమంత్రి కేసీఆర్ కావాలన్నారు. మన ముఖ్యమంత్రి ఇప్పటికి ఎన్నో అభివృద్ధి పథకాలు తీసుకొచ్చారని ఇకముందు కూడా ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలియజేశారు.మండల పలు గ్రామాల్లో ప్రచారంలో మండల పార్టీ సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులు,గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేఘా రెడ్డికి ప్రజలు బ్రహ్మారథం



నవతెలంగాణ - వనపర్తి

ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రేవల్లి మండలంలో ప్రచారం చేపట్టిన కాంగ్రెస్ అభ్యర్థి తుడిమేగా రెడ్డి గారికి రేవల్లి మండల ప్రజలు బ్రహ్మరథం పట్టారు.రేవల్లి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మెగా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి వస్తే ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయన్నారు. రెండు లక్షల ఉద్యోగాలపై, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పై మొదటి సంతకం చేస్తారన్నారు.ఈ సందర్భంగా తలుపునూరు కేశంపేట గౌరీదేవిపల్లి రేవల్లి శానాయపల్లి, నాగపూర్, బండ రవిపాకుల, చెన్నారం, తదితర గ్రామాల కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి కాంగ్రెస్ నియోజకవర్గ నేత ఎమ్మెల్యే అభ్యర్థి తుడిమేగారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రేవల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు ఎంపీటీసీ అంజనమ్మ రాములు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు చెన్నారం ఎంపిటిసి వల్లమ్మ శాంతయ్య ఉమ్మడి గోపాల్పేట మండలం వైస్ ఎంపీపీ వెంకటేష్, పోల్కపహాడ్ మాజీ సర్పంచ్ సత్య శీలారెడ్డి, బండరావిపాకుల మాజీ సర్పంచ్ బాలస్వామి సుబ్బారెడ్డి మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి ఆయా గ్రామాల ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు మాజీ సింగిల్ డైరెక్టర్లు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.